# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 92 ప్రకాశం, బుధవారం 31- 12 - 2025 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు


కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## అందరికీ వైకుంఠ ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు..

డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ మార్కాపురం



**క్రైమ్ కౌంటర్ న్యూస్...ప్రకాశం జిల్లా.....** శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి మంగళ వారం వేకువ జాము నుండి ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనమిచారు. ఈ సందర్భంగా %ఎంతీఎజూ% రాష్ట్ర ఇంటిలెక్షివాల్ జనరల్ సెక్రటరీ డాక్టర్ కనకదుర్గ స్వామివారిని దర్శించుకొన్నారు. ప్రజలందరూ క్షేమంగా ఉండాలని,అందరూ సుఖ సంతోషాలతో ఆయుర్ ఆరోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు....

## 80. మంది ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసా పత్రాలు ఎమ్మెల్యే



**క్రైం కౌంటర్ ప్రతినిధి టి.నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,** నాటి ప్రభుత్వం రాష్ట్రంలో విధ్వంసాన్ని సృష్టిస్తే నేటి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని ప్రతిబింబించే పాలనందిస్తుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు .తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని 80. మంది తెదేపా ఉత్తమ కార్యకర్తలకు ప్రశంస పత్రాలను మంగళూరు అందజేశారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ, యువ నాయకుడు లోకేష్ మేధో మదనము నుండి ఆవిర్భవించినదే ఉత్తమ కార్యకర్త కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమం కార్యకర్తలకు నూతన చోదక శక్తి అందిస్తుందన్నారు. కార్యకర్తలే తెదేపాకు అండ- దండ అని ఆయన అభివర్ణించారు. కార్యకర్తల సంక్షేమానికి పార్టీ కట్టుబడి ఉంటుందని తెలియజేశారు. 18. నెలల తమ ప్రభుత్వ పాలనలో కందుకూరు మున్సిపాలిటీకి మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ పి . నారాయణ ఇతోదికంగా నిధులు మంజూరు చేశారని , అభివృద్ధి నిధులు అడిగిన వెంటనే నిమిషాల్లో నిధులు అందజేస్తున్న డాక్టర్ నారాయణకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలనుతెలియజేశారు. పంచాయతీరాజ్ మంత్రి పవన్ కళ్యాణ్ నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి ?.11.60 కోట్లను మంజూరు చేసిన విషయాన్నీ గుర్తు చేశారు.నియోజకవర్గాన్ని జిల్లాలోనే అద్వితీయ, అభివృద్ధి కర నియోజకవర్గంగా తీర్చిదిద్దటమే తన అభిమతం అని చెప్పారు. కార్యకర్తలు త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో క్రియాశీలకంగా పనిచేసి, పార్టీని పటిష్ట పరుస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో అజేయంగా నిలవాలని కార్యకర్తలకు దిశానిర్దేశంచేశారు. కార్యకర్తలకు ఏ సమస్య ఉన్న ఒక్క వాట్సాప్ మెసేజ్ చేస్తే తాను వెంటనే స్పందించడం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల కార్యకర్తలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.







**క్రైమ్ కౌంటర్ న్యూస్..ప్రకాశం జిల్లా...** వైయస్సార్సీపీ పార్టీ గిద్దలూరు మాజీ శాసనసభ్యులు మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ అన్నా రాంబాబు ,ని కలిసి ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు తెలుపుతూ అలాగే నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు మన మార్కాపురం వైఎస్ఆర్సిపి సీనియర్ నేత ఎస్ఈసీ కౌన్సిల్ మెంబర్ ఉడుముల కోటిరెడ్డిన్న , వారు వెంట వచ్చిన నాయకులు తర్లపాడు మండల కన్వీనర్ మురారి అన్న మార్కాపురం మండల కన్వీనర్ చెంచిరెడ్డిన్న, శ్రీ ఆరోగ్య హాస్పిటల్ విజయ్,కార్యకర్త ఉత్తంకుమార్ ..

## నూతన సంవత్సర డైరీ డిపిఆర్ఓ రమేష్ కు అందజేత



**క్రైం కౌంటర్2025** ఒంగోలు క్రై%శీ%కౌంటర్ ప్రతినిధి,డిపిఆర్ఓ రమేష్ కు ఒంగోలు క్రై%శీ% కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జునరావుకు మంగళవారం డిపిఆర్ఓ కార్యాలయంలో మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠకుల అభిమానం చూరగునేలా క్రై%శీ%కౌంటర్ దినపత్రిక నిత్యనూతనంగా ప్రజల మన్నలను పొందాలని సూచించారు. ఈ సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలనుతెలియజేశారు.

## టిప్పర్ ఢీ.. ఐదేళ్ల బాలుడు మృతి

**క్రైం కౌంటర్ న్యూస్ , డిసెంబర్ 30** నెల్లూరు జిల్లా సైదాపురం కాలనీ సమీపంలో రోడ్డు ప్రమాదంలో దక్షేశ్ (5) అనే బాలుడు మృతి చెందాడు. రాపూరు రహదారిపై కంకర లోడుతో వెళ్తున్న టిప్పర్ అదుపు తప్పి బాలుడిని ఢీకొట్టడంతో ఈ విషాదం చోటుచేసుకుంది. అధిక లోడుతో వేగంగా వెళ్లే టిప్పర్ల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, అధికారుల నిర్లక్ష్యమే ఈ బాలుడి మృతికి కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు.



**క్రైమ్ కౌంటర్ న్యూస్....ప్రకాశం జిల్లా....** ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం దోర్నాల %ూా% పరిధిలో అక్రమ బెల్ట్ షాపులపై ఎస్సై వెంకట రమణయ్య తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని వారి నుండి 1 ఫుల్ బాటిల్, 19 క్వార్టర్ మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అక్రమ మద్యం విక్రయాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని ఎస్సై వెంకట రమణయ్య తెలిపారు....




## చిల్ల కర్ర వేలం పాట




**వలేటివారిపాలెం క్రైం కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,** మండలంలోని నలదలపూరు గ్రామ పంచాయతీ పరిధిలోని సర్పంచ్ దువ్వూరి కృపమ్మ అధ్యక్షతన ప్రభుత్వ భూమిలో చిల్ల కర్ర వేలం పాట మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఊటుకూరి కోటేశ్వరరావు రూ. 410000/- వేలం పాటను పాడారు. ఈ కార్యక్రమం లో మండల ఎంపీడిఓ శంకరరావు, పంచాయతీ కార్యదర్శి,సచివాలయం సిబ్బంది, పాటదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎర్ర రెడ్డిపాలెం, లింగసముద్రంలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**లింగసముద్రం క్రైం కౌంటర్ ప్రతినిధి,** మండలంలోని ఎర్ర రెడ్డిపాలెం, లింగసముద్రం గ్రామాలను పొలం పిలుస్తుంది. ఇన్చార్జి మండల వ్యవసాయ అధికారి సిహెచ్ విఎల్ దుర్గ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు తమ పంటను సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులచే ఈ పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. మండలంలో ప్రతి గ్రామపంచాయతీకి ఒక ఛాంపియన్ రైతు సాగు ఖర్చులను తగ్గించుకుని, ప్రకృతి సేద్యం చేస్తూ, సిఫార్సు చేసిన మోతాదులోనే ఎరువులు , పురుగుమందులను వినియోగిస్తూ గ్రామంలోని ఇతర రైతులకు ఆదర్శంగా నిలవాలని తెలిపారు. ఈ సందర్భంగా లింగ సముద్రం గ్రామం లో కేంద్ర ప్రభుత్వం వారు రాయితీ కింద ఇచ్చిన జింక్ సల్ఫేట్ ను రైతులకు అందించి వరిలో జింక్ ధాతు లోపం లక్షణాలు నివారణ చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు దీప ,రేణుక రైతులతో పాటు పాల్గొన్నారు.

## కంభం ఎస్సై శివ కృష్ణా రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసిన మండల టి డి పి నాయకులు...



**క్రైమ్ కౌంటర్ న్యూస్... ప్రకాశం జిల్లా....** కంభం పోలీస్ స్టేషన్ బదిలీ పై వచ్చిన నూతన.ఎస్ఐ శివ కృష్ణా రెడ్డి నీ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు మరియు మండల ముస్లిం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మరియు మానిటరింగ్ సభ్యులు, గిద్దలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కత్తి అనోజి రావు గూడూరి, నియోజకవర్గ సీనియర్ ఎస్సీ సెల్ నాయకులు కోలా ప్రసన్న కుమార్ ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సిరివెళ్ల రవికుమార్, కంభం మాజీ సర్పంచ్ స్టార్ భాష,కంభం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ షేక్ జిలాని, టిడిపి మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ రజాక్ భాష, టిడిపి నాయకుడు ఫజిల్ తదితరులు పాల్గొన్నారు....

## రీ సర్వే గురించి గ్రామసభలు



**లింగసముద్రం క్రైం కౌంటర్ ప్రతినిధి,**మండలం లోని వెంగళాపురం, ముక్తేశ్వరం గ్రామాలకు సంబంధించిన 4వ విడత గ్రామ సభ మంగళవారం ఆయా గ్రామాల్లో నిర్వహించారు. గ్రామాల్లో సర్వే జరిగే సమయంలో అందరు అందుబాటులో ఉండి భూములు సక్రమంగా గట్లు కొలిపించుకోవాలని,సర్వే సమయం అందుబాటులో ఉండాలని రైతులకు, గ్రామస్తులకు తెలియజేశారు. సర్వే జరిగే సమయంలో మీ యొక్క పట్టాదారు పాసుపుస్తకాలు, ఆధార్ కార్డు లు అందుబాటులో ఉంచుకోవాలని అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు.మీ గ్రామ రికార్డు మంచిగా తయారు చేయించు కోవాలని తెలియజేశారు. రీసర్వే జరిగే సమయంలో అందరూ సహకరించాలని కోరారు. అనంతరం గ్రామంలో అధికారులు,నాయకులు,గ్రామస్తులు రైతులు కలిసి ర్యాలీ నిర్వహించి రీ సర్వే గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో మండల సర్వేయర్ ఎం.రమేష్ బాబు, ఆర్ఐ ఎం.రమణయ్య, గ్రామ సర్వేయర్స్ శివ, సాయి, వీఆర్వోలు మౌనిక,నాగరాజు, నాయకులు పి.బ్రాహ్మయ్య, శ్రీను, నారాయణ, రైతులు పాల్గొన్నారు.

## మిత్రుడు బీద రవిచంద్రకు శుభాకాంక్షలు కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి



**నెల్లూరు కంచర్ల మల్లికార్జున రావు క్రైం కౌంటర్ ప్రతినిధి,**తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన బీద రవిచంద్ర కు కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి మంగళవారం శుభాకాంక్షలను తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాదులో రవిచంద్ర ను మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యే పుష్పగుచ్చం అందజేసి అభినందనలను తెలియజేశారు.జిల్లా అధ్యక్ష పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా రవిచంద్ర కు హృదయపూర్వక శుభాకాంక్షలునుతెలియజేస్తూ, ఈ బాధ్యతను విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. జిల్లా అధ్యక్ష పదవి లభించడం పట్ల ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.అనంతరం ఇద్దరూ సుదీర్ఘంగా రెండు గంటలు సేపు పలు అంశాల మీద చర్చించుకున్నారు.

## జిల్లా ప్రజలు మరియు పోలీసు సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్.



**క్రైమ్ కౌంటర్ న్యూస్.... ప్రకాశం జిల్లా....** నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎలాంటి అసాంఘిక, అనుచిత, అనుమతులు లేని కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు: జిల్లా ఎస్పీ నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎలాంటి అసాంఘిక, అనుచిత, అనుమతులు లేని కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ , హెచ్చరించారు. నూతన సంవత్సర సంబరాల నేపథ్యంలో జిల్లాలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జగరకుండా పోలీస్ అధికారులు అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలి ఆదేశాలు జారీ చేశారు.

న్యూ ఇయర్ వేడుకలు జరుపుకొనుటకు కేక్ కట్టింగ్, సాంస్కృతిక కార్యక్రమాలు, డీజే సంగీతం,రోడ్డు కూడళ్ళలో గుమిగూడటం, బహిరంగంగా పార్టీలు, నృత్యాలు తదితర నూతన సంవత్సర వేడుకలను బహిరంగ ప్రదేశములలో నిర్వహించరాదు. పెద్ద పెద్ద ధ్వనులతో లోడ్ స్పీకర్లు/డీజే లు పెట్టి ప్రజాశాంతికి, ప్రజా క్రమానికి భంగం కల్గించరాదు. బహిరంగ ప్రదేశాల్లో టపాకాయలు కాల్చడం మరియు ఏ విధమైన ప్రదర్శనలు నిర్వహించడం అనుమతి లేదు. హాస్పిటల్స్, వృద్ధాశ్రయాలు మరియు ఇతర సున్నితమైన ప్రాంతాల్లో పెద్ద పెద్ద లౌడ్ స్పీకర్లు డీజేలు పెట్టరాదు. ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్ తీసేసి అధిక శబ్దాలతో ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, బైక్, కార్ రేసింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, సంబరాల పేరుతో రౌడీయిజం చేసినా, దురుసుగా ప్రవర్తించినా, బహిరంగ ప్రదేశాల్లో జన నివాస/సంచార ప్రదేశాల్లో మద్యం సేవించినా, మద్యం మత్తులో డ్రైవ్ చేసినా, ప్రజా రవాణాకు అడ్డంకులు సృష్టించేలా వాహనాలు నడపినా ఉపేక్షించేది లేదన్నారు.

వైన్ షాపులు, బార్లు, రెస్టారెంట్లు, దబాలు మరియు ఇతర అవుట్ లెట్లు, వ్యాపార సముదాయాలను నిర్దేశిత సమయాల్లో మూసివేయాలి లేనిచో చట్టపరమైన చర్యలు తప్పవు. ఒంగోలు పట్టణంలో బైక్ రేసింగ్ మరియు రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు రాత్రి 10.00 గంటల తర్వాత కర్నూల్ రోడ్ బైపాస్ ఫ్లైఓవర్‌ను మూసివేస్తారు.జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ %ఱూ% ల పర్యవేక్షణలో అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో డిసెంబర్ 31వ తేది సాయంత్రం నుండి అన్ని ముఖ్య కూడళ్ళలో పోలీస్ పికెట్స్ 136, మొబైల్ పార్టీలు : 56,డ్రంక్ అండ్ డ్రైవ్ / ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌లు : 30, నైట్ గస్తీ బృందాలను వుంచి నూతన సంవత్సర వేడుకలలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు, రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూసేలా నిరంతర పోలీసు నిఘా ఉంటుందన్నారు.

ఒంగోలు పట్టణంతో పాటు జిల్లాలోని ఇతర ముఖ్య పట్టణాలు మరియు ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు, చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను. క్రమబద్ధీకరించనున్నారు. ఒంగోలు పట్టణంలోని కొప్పోలు రోడ్, మంగమూరు రోడ్ మరియు పేర్నమిట్ట రోడ్‌లలో చెక్ పోస్టులు ఏర్పాటు చేయబడతాయి. అనవసర సంచారాన్ని నివారించేందుకు డ్రోన్ పర్యవేక్షణతో పాటు పెట్రోలింగ్ నిర్వహించనున్నారు. అలాగే అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల కదలికలను పర్యవేక్షించేందుకు %మీూజణ%లను వినియోగించనున్నారు.

కావున ప్రజలు గమనించి స్థానిక పోలీసులకు సహకరించాలని, ఎవరైనా మితిమీరి ప్రజా జీవనానికి, శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలియజేసారు.

ప్రజలందరూ బాధ్యతాయుతంగా బంధుమిత్రులతో కలసి ఆనందంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని, ఈ నూతన సంవత్సరం జిల్లా ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, సరికొత్త విజయాలను అందుకొని అందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని జిల్లా ఎస్పీ , ఆకాంక్షిస్తూ జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు...

## తిరుమల తరహాలోనే శ్రీశైలంలోనూ.. అక్కడలా, ఇక్కడిలా

**క్రైం కౌంటర్ న్యూస్ , డిసెంబర్ 30** తిరుమల.. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఆధ్యాత్మిక క్షేత్రం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులకు పవిత్ర పుణ్య క్షేత్రం. జీవితంలో ఒక్కసారైనా తిరుమల కోనేటి రాయుడి దర్శనం చేసుకోవాలని ప్రతి మనసూ తపిస్తూ ఉంటుంది. అలాగే తిరుమల శ్రీవారి వైభవాన్ని, తిరుమల ఆధ్యాత్మిక వాతావరణాన్ని కళ్లారా చూడాలని ప్రతి వ్యక్తి కోరుకుంటాడు. ఈ నేపథ్యంలోనే శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తిరుమల తిరుపతి దేవస్థానం చర్యలు చేపడుతూ వస్తోంది. దేవుడి దర్శనం మొదలుకొని వసతి వరకూ ప్రతి విషయంలోనూ అత్యంత జాగ్రత్తతో వ్యవహరిస్తూ వస్తోంది. అలాగే స్థానికులకు తిరుమల శ్రీవారిని మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో తిరుపతి వాసులకు.. శ్రీవారి దర్శనం ఉచితంగా కల్పిస్తోంది.ప్రతి నెలలో ఓ రోజు స్థానికులకు శ్రీవారి దర్శన భాగ్యం కల్పిస్తోంది. ప్రతి నెలా మెదటి మంగళవారం స్థానికులకు శ్రీవారి దర్శనం అవకాశాన్ని టీటీడీ కల్పిస్తోంది. అయితే తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలోనే శ్రీశైలం దేవస్థానం కూడా కీలక నిర్ణయం తీసుకుంది. శ్రీశైలంలో చెంచులకు ఉచితంగా స్పర్శ దర్శనం కల్పిస్తోంది. ప్రతి నెలలో ఒకరోజు చెంచులకు ఉచితంగా శ్రీశైలం మల్లన్న స్పర్శ దర్శనం కల్పిస్తున్నారు. చెంచులకు ఉచిత స్పర్శ దర్శనాన్ని శ్రీశైలం దేవస్థానం బోర్డు ఛైర్మన్ రమేష్‌నాయుడు, ఈవో శ్రీనివాసరావు ప్రారంభించారు. మంగళవారం రోజున సుమారుగా 500 మంది చెంచు గిరిజనులు శ్రీశైలంలో స్పర్శ దర్శనం చేసుకున్నారు. శ్రీశైలం దేవస్థానం పాలకమండలి నిర్ణయం



మేరకు ప్రతి నెలా ఒకరోజు చెంచులకు ఉచితంగా స్పర్శ దర్శనం కల్పిస్తామని ఆలయ అధికారులు చెప్తున్నారు. స్వామిని గిరిజనులకు మరింత చేరువ చేయాలనే మంచి ఉద్ధేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ప్రతి నెలలో ఓ రోజు చెంచులలో కొంతమందిని ఎంపిక చేసి.. వారికి స్పర్శ దర్శనం కల్పించనున్నట్లు వెల్లడించారు. ఇందుకోసం ఐటీడీఏ సహకారం తీసుకుంటామని.. ఐటీడీఏ సహకారంతో ఉచిత స్పర్శ దర్శనానికి చెంచు గిరిజనులను ఎంపిక చేస్తామన్నారు. దర్శనంతో పాటుగా వారి రాకపోకలకు, వసతి ఏర్పాట్లు కూడా చేయనున్నట్లు వివరించారు.

## అరకు వెళ్లే వారికి అదిరిపోయే వార్త.. రైల్వే కీలక నిర్ణయం



**క్రైం కౌంటర్ న్యూస్ , డిసెంబర్ 30** శీతాకాలం కావటంతో అరకు అందాలను ఆస్వాదించేందుకు పర్యాటకులు పోటెత్తుతున్నారు. మంచు దుప్పటి కప్పుకున్న అరకు అందాలను చూసి మైమరిచిపోయేందుకు సుదూర ప్రాంతాల నుంచి తరలి వస్తున్నారు. దీంతో అరకులో సందర్శకుల తాకిడి పెరిగింది. ఈ క్రమంలోనే అరకు వెళ్లే పర్యాటకులకు ఊరట కలిగించేలా రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. విశాఖపట్నం-కిరండూల్ మార్గంలో ప్రయాణికుల రద్దీ నేపథ్యంలో కిరండూల్ ప్యాసింజర్‌కప అదనపు బోగీ ఏర్పాటు చేయాలని వాల్తేరు డివిజనల్ రైల్వే లలిత్ బోహ్రా అధికారులను ఆదేశించారు.అదనపు కోచ్‌లను అటాచ్ చేయడంతో పాటుగా.. అధిక డిమాండ్ ఉన్న రోజుల్లో ప్రత్యేక రైలును నడపాలని ఆదేశించారు. రైల్వే స్టేషన్‌ను పరిశీలించిన వాల్తేరు డీఆర్ఎం.. ప్లాట్‌ఫారమ్‌లపై భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే బుకింగ్ ప్రాంతాలు, ఫుట్ ఓవర్ బ్రిడ్జి వద్ద భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. రైల్వే స్టేషన్‌లోని వివిధ సౌకర్యాలను కూడా తనిఖీ చేశారు.మరోవైపు వారాంతపు రోజులు, నూతన సంవత్సరం సమీపిస్తూ ఉండటంతో అరకుకు పర్యాటకులు పెద్ద సంఖ్యలో వస్తున్నారు. దీంతో శని, ఆదివారాల్లో అరకు ఘాట్ రోడ్లలో భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. అలాగే విశాఖపట్నం రైల్వే స్టేషన్‌లో అరకు వెళ్లే రైలులో సీట్ల కోసం పర్యాటకులు చాలా ఇబ్బందులను ఎదుర్కొన్నారు, అరకు వెళ్లే ఏకైక రైలు పర్యాటకులతో కిక్కిరిసిపోయింది. దీంతో సీట్లు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో రైల్వే అధికారులు సోమవారం నుంచి (డిసెంబర్ 29) జనవరి 20 వరకు రైలు నంబర్ 58501 విశాఖపట్నం-కిరండూల్ ప్యాసింజర్‌లో 1 జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌ను జత చేశారు.ఇక ఈ రైలుతిరుగు ప్రయాణంలో.. కిరండూల్-విశాఖపట్నం ప్యాసింజర్ (58502) నంబరుతో బయల్దేరుతుంది. ఈ రైలుకు కూడా మంగళవారం నుంచి జనవరి 21 వరకు ఒక జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌ను పెంచారు. అలాగే, సోమవారం రోజున ప్రయాణికుల అదనపు రద్దీని తగ్గించడానికి ఒక ప్రత్యేక రైలు నడిపించారు. శీతాకాలంలో అరకులోని కాఫీ తోటలు సరికొత్త అందాలను సంతరించుకుంటాయి. కాఫీ తోటలతో పాటుగా బొర్రా గుహలు, ఉడెన్ బ్రిడ్జి వంటి ప్రకృతి అందాలను చూసేందుకు భారీగా పర్యాటకులు వస్తుంటారు.అయితే ప్రకృతి అందాలను ఆస్వాదించేందుకు పర్యాటకులు తమ వాహనాలను ఘాట్ రోడ్లలో నిలిపివేయటంతో శని, ఆదివారాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. కిలోమీటర్ల మేరకు వాహనాలు నిలిచిపోయాయి. దీంతో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఉదయం నుంచి 11 వరకు, మధ్యాహ్నం మూడు తర్వాత మాత్రమే కాఫీతోటల సందర్శనకు అవకాశం కల్పించారు.

# తిరుమలలో వైసీపీ నేతలకు వైకుంఠ ద్వార దర్శనాలు



క్రైం కౌంటర్ న్యూస్ , డిసెంబర్ 30 తిరుమల కొండ శ్రీవారి నామస్మరణతో మార్మోగుతోంది. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని ఇవాళ్టి నుంచి (డిసెంబర్ 30) జనవరి 8వ తేదీ వరకూ తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలు కల్పిస్తున్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినం కావటంతో మంగళవారం రోజున పలువురు ప్రముఖులు శ్రీవారిని వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నారు. రాజకీయ, సినీ, క్రీడా ప్రముఖులు పలువురు తిరుమల స్వామివారిని దర్శించుకున్నారు. అయితే తిరుమలకు సంబంధించి సోషల్ మీడియాలో జరిగే ప్రచారంపై ఎప్పటికప్పుడు క్లారిటీ ఇచ్చే తిరుమల తిరుపతి దేవస్థానం.. తాజాగా తిరుమల వైకుంఠ ద్వార దర్శనాలపై ప్రచారమవుతున్న ఓ వార్తపై క్లారిటీ ఇచ్చింది.వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల శ్రీవారిని మంగళవారం రోజున పలువురు వైసీపీ ప్రముఖులు దర్శించుకున్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మిథున్ రెడ్డి, తలశిల రఘురాం, దేవినేని అవినాష్, వరుదు కళ్యాణి, భరత్ వంటి ప్రముఖులు శ్రీవారిని దర్శించుకున్నారు. అయితే నిబంధనలకు విరుద్ధంగా వైసీపీ నేతలకు దర్శనాలు కల్పిస్తున్నారంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఈ వ్యాఖ్యలపై టీటీడీ క్లారిటీ ఇచ్చింది. వైకుంఠ ఏకాదశి సందర్భంగా వైసీపీ నేతలకు దర్శనాలపై సోషల్ మీడియాలో వచ్చే వార్తలు అవాస్తవమని టీటీడీ క్లారిటీ ఇచ్చింది. ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ కోటాలో మాత్రమే ఇతరుల మాదిరిగానే వారికి కూడా దర్శనాలు కల్పించినట్లు టీటీడీ స్పష్టం చేసింది.

తిరుమల స్వర్ణ రథోత్సవం..

మరోవైపు వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలలో స్వర్ణ రథోత్సవం కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి స్వర్ణ రథంపై విహరిస్తూ భక్తులకు దర్శనం ఇచ్చారు. మరోవైపు వైకుంఠ ద్వార దర్శనాల కోసం చేసిన అలంకరణ ఏర్పాట్లతో తిరుమల దేదీప్యమానంగా వెలుగుతోంది. అలాగే టీటీడీ ఉద్యానవనశాఖ ఆధ్వర్యంలో తిరుమలలో చేపట్టిన పూల అలంకరణలు కూడా భక్తులను కట్టిపడేస్తున్నాయి.ముఖ్యంగా వైకుంఠ దర్శన మార్గంలో ఏర్పాటుచేసిన పూల అలంకరణ కట్టిపడేస్తోంది. భక్తులకు దైవలోకాన్ని చూసిన అనుభూతి కలిగేలా వీటిని సిద్ధం చేశారు. వైకుంఠ ద్వార దర్శనాల నేపథ్యంలో తిరుమల వ్యాప్తంగా 50 టన్నుల పుష్పాలు, 10 టన్నుల పండ్లు, నాలుగు టన్నుల కట్ ఫ్లవర్స్‌లను టీటీడీ ఉపయోగించనుంది.

# ప్రభుత్వ నిర్ణయంతో ఆ ప్రాంతం దశ తిరిగేనా,,,,స్పోర్ట్స్ సిటీకి ఉచితంగా భూమి

క్రైం కౌంటర్ న్యూస్ , డిసెంబర్ 30 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. తిరుపతి జిల్లా దామినేడులో స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి భూములు కేటాయించింది. దామినేడులో నేషనల్ స్టాండర్డ్ స్పోర్ట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు కోసం గతంలో 28.37 ఎకరాల భూమిని ఏపీ టూరిజం అథారిటీకి కేటాయించారు. అయితే ఆ ప్రాజెక్టు దిశగా అడుగులు పడకపోవటంతో.. తాజాగా జరిగిన ఏపీ మంత్రిమండలి సమావేశంలో ఈ భూమిని స్పోర్ట్స్ సిటీ నిర్మాణం కోసం శాప్‌కు ఇవ్వాలని నిర్ణయించారు ఈ ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం లభించటంతో దామినేడులో 28.37 ఎకరాల భూమిని ఉచితంగా శాప్‌కు బదిలీ చేయనున్నారు. మరోవైపు రాజధాని అమరావతిలో ఏపీ ప్రభుత్వం అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి ప్రణాళికలు రచిస్తున్న సంగతి తెలిసిందే. దీనితో పాటుగా ప్రతి నియోజకవర్గంలోనూ క్రికెట్ గ్రౌండ్లు ఉండేలా ఏపీ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా క్రికెట్ మైదానాలు, స్పోర్ట్స్ సిటీల నిర్మాణం ఆలోచన చేస్తోంది. ఈ క్రమంలోనే శాప్ ఆధ్వర్యంలో తిరుపతిలో స్పోర్ట్స్ సిటీ నిర్మించాలని నిర్ణయించారు. ఈ స్పోర్ట్స్ సిటీ నిర్మాణం కోసం తిరుపతి రూరల్ మండలం దామినేడు ప్రాంతాన్ని ఎంపిక చేశారు. ఇక్కడ ఉన్న 28.37 ఎకరాలను టూరిజం అథారిటీ నుంచి శాప్‌కు ఉచితంగా బదిలీ చేస్తూ ఇటీవలే రెవెన్యూశాఖ నిర్ణయం తీసుకుంది.ఈ ప్రతిపాదనలకు తాజాగా జరిగిన ఏపీ కేబినెట్ భేటీలో ఆమోదం లభించింది. మరోవైపు దామినేడులో ఎకరా భూమి విలువ సుమారుగా రెండున్నర కోట్ల వరకూ ఉన్నట్లు సమాచారం. దీంతో 28 ఎకరాల భూమిని ఉచితంగా కేటాయిస్తూ ఉండటంతో.. అధికారులు పలు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. కేటాయించిన భూమిని అవసరాలకు మాత్రమే వినియోగించాలని.. రెవెన్యూ శాఖ అనుమతి లేకుండా ఈ భూమిలో ఎలాంటి కేటాయింపులు, బదిలీలు చేయొద్దని సూచించినట్లు సమాచారం.మరోవైపు దామినేడు వద్ద ఉన్న భూమిని



శాప్‌కు కేటాయించాలంటూ శాప్ చైర్మన్ రవి నాయుడు గతంలో సీఎం చంద్రబాబును కలిసి కోరారు. తిరుపతిలో క్రీడల్ని ప్రోత్సహించేందుకు, స్పోర్ట్స్ సిటీ నిర్మాణం కోసం భూమిని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విజ్ఞప్తికి సీఎం చంద్రబాబు అప్పట్లో సానుకూలంగా స్పందించారు. తాజాగా భూమిని కూడా కేటాయించడంతో తిరుపతిలో స్పోర్ట్స్ సిటీ నిర్మాణం వేగం పుంజుకునే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు తిరుపతిలోని గొల్లవానిగుంటలో కూడా ఓ క్రికెట్ స్టేడియం సిద్ధమైంది. రూ.3 కోట్లు ఖర్చు చేసి గొల్లవానిగుంటలో క్రికెట్ స్టేడియం నిర్మాణం చేపట్టారు. ఈ పనులు చివరి దశకు చేరుకోగా.. సంక్రాంతి నాటికి పూర్తి చేసి సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ స్టేడియంలో.. 75 చదరపు గజాల విస్తీర్ణంలో 5 వికెట్ టర్ఫ్‌లు ఏర్పాటు చేశారు. నాలుగు నెట్‌లు, గ్యాలరీలు, వీఐపీలకు ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు చేశారు.

# పహల్గాం ఢిల్లీ వంటి ప్రాంతాల్లో ఉగ్రదాడులు ఎవరు చేశారో చెప్పాలన్న మమత



క్రైం కౌంటర్ న్యూస్ , డిసెంబర్ 30 బెంగాల్ రాజకీయాలు మరోసారి హాట్ టాపిక్‌గా మారాయి. కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బెంగాల్‌లో ఉగ్రవాద నెట్‌వర్క్‌లు విస్తరిస్తున్నాయంటూ అమిత్ షా వ్యాఖ్యానించడం పూర్తిగా రాజకీయ ప్రేరితమని మమత మండిపడ్డారు. బెంగాల్‌లోనే ఉగ్రవాదులు ఉంటే, పహల్గాం, ఢిల్లీ వంటి ప్రాంతాల్లో జరిగిన ఉగ్రదాడులు ఎవరు చేశారో చెప్పాలని ఆమె సూటిగా ప్రశ్నించారు.అలాగే, బెంగాల్ ప్రభుత్వం భూమి ఇవ్వకపోవడం వల్లే సరిహద్దుల్లో కంచె నిర్మాణం జరగడం లేదన్న అమిత్ షా వ్యాఖ్యలను కూడా మమత తీవ్రంగా ఖండించారు. పెట్రాపోల్, చంగ్రబంధ సరిహద్దుల్లో ఇప్పటికే తమ ప్రభుత్వం అవసరమైన భూమిని కేంద్రానికి అప్పగించిందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సహకరించడంవల్లే అనేక రైల్వే ప్రాజెక్టులు బెంగాల్‌కు వచ్చాయని గుర్తు చేశారు. బీజేపీ నేతలు కావాలనే అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని, అలాంటి మాటలను బెంగాల్ ప్రజలు ఎప్పటికీ నమ్మరని మమత స్పష్టం చేశారు.ఇక ఎన్నికలకు ముందు కేంద్ర ప్రభుత్వం 'ఎస్ఐఆర్' పేరుతో రాష్ట్ర ప్రభుత్వాన్ని అస్థిరపర్చేందుకు కుట్ర పన్నుతోందని మమత తీవ్ర ఆరోపణలు చేశారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను ఇంత హడావిడిగా ఎందుకు చేపడుతున్నారని కేంద్రాన్ని ప్రశ్నించారు. ఎన్నికల కమిషన్ నుంచి వస్తున్న ఒత్తిడిని తట్టుకోలేక పలువురు బూత్ లెవల్ అధికారులు, ఇతర సిబ్బంది మానసిక ఒత్తిడితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఓటర్ల జాబితా సవరణ పేరుతో సుమారు 1.5 కోట్ల మంది పేర్లను తొలగించేందుకు ప్రయత్నం జరుగుతోందని మమత ఆరోపించారు. ముఖ్యంగా ఆదివాసీలు, అణగారిన వర్గాలను లక్ష్యంగా చేసుకుని ఈ ప్రక్రియను నడుపుతున్నారని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే ఇలాంటి చర్యలను తమ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని, బెంగాల్ ప్రజల హక్కుల కోసం చివరి వరకు పోరాడతామని మమతా బెనర్జీ స్పష్టం చేశారు.

# అద్దంకి కందుకూరు నియోజకవర్గాలను ప్రకాశం జిల్లాలో కలపడంపై హర్షం

క్రైం కౌంటర్ న్యూస్ , డిసెంబర్ 30 అద్దంకి, కందుకూరు నియోజకవర్గ ప్రజల ఆకాంక్షను మన్నిస్తూ, ఆ ప్రాంతాలను తిరిగి ప్రకాశం జిల్లాలో కలుపుతూ రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం ఎంతో సంతోషదాయకమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నేడు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం చేసిన అశాస్త్రీయ జిల్లాల విభజనను సరిదిద్దుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు మేలు చేసే నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు.యువగళం పాదయాత్ర సమయంలో నారా లోకేశ్ ఇచ్చిన హామీని గుర్తుచేస్తూ, కందుకూరు, అద్దంకి ప్రాంతాలను ప్రకాశం జిల్లాలో తిరిగి విలీనం చేయడం శుభపరిణామమన్నారు. ముఖ్యంగా 2012 నుంచి అద్దంకి ప్రాంత ప్రజలు తమ రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం, పాలనా సౌలభ్యం కోసం రెవెన్యూ డివిజన్ కావాలని కోరుతున్నారని, వారి విజ్ఞప్తిని మన్నించి అద్దంకిని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఇన్నాళ్లు బాపట్ల జిల్లా పరిధిలో ఉండటం వల్ల అద్దంకి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, తాజా నిర్ణయంతో ఆ కష్టాలు తీరనున్నాయని వివరించారు.ఇటీవల విజయవాడ కనకదుర్గ ఆలయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంపై మంత్రి స్పష్టత ఇచ్చారు. ఇది కేవలం అధికారుల మధ్య సమన్వయ లోపం కారణంగా జరిగిన ఘటన అని, విద్యుత్ సరఫరాలో సాంకేతిక లోపాలు లేవని స్పష్టం చేశారు. కరెంట్ కేవలం 10 నిమిషాలు మాత్రమే నిలిచిపోయిందని, విషయం తెలిసిన వెంటనే అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. ఈ ఘటనకు బాధ్యులైన అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా ఉండేందుకు జనవరి 6 లేదా 7 తేదీల్లో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఈవో, ఇతర ముఖ్య అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ చిన్న పొరపాటును ఆసరాగా చేసుకుని రాజకీయ విమర్శలు చేయడం తగదని వైసీపీ నేతలకు హితవు పలికారు. ప్రజల మనోభావాలతో ముడిపడిన అంశాలపై అనవసర రాద్ధాంతం చేయడం, ప్రతి సాధారణ విషయాన్ని రాజకీయాలకు వాడుకోవడం వైసీపీ నాయకులకు అలవాటుగా మారిపోయిందని మంత్రి మండిపడ్డారు. ఏ ధర్మాన్నైనా, సంప్రదాయాలనైనా చిత్తశుద్ధితో కాపాడేది ఒక్క కూటమి ప్రభుత్వమేనని గొట్టిపాటి రవికుమార్ ఉద్ఘాటించారు.

# కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం!



ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి,పట్టణంలోని దామచర్ల ఆంజనేయులు కాలనీ నందు మున్సిపల్ అధికారులు టౌన్ ప్లానింగ్ సుధాకర్ టౌన్ సర్వేర్ ఆల్ శ్రీను వీఆర్వో బి జె ఎం ఎస్ నేషనల్ ఇండస్ట్రియల్ రిలేషన్స్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ షేక్ సిద్ధాంతి మంగళవారం పర్యటించారు. ఇక్కడ కాలనీ సమస్యను అడిగి తెలుసుకున్నారు ఇక్కడ ఈ కాలనీలో ఎటువంటి సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకురండి మేము తగిన డిపార్ట్మెంట్ వారితో మాట్లాడి మీకు సరి అయిన న్యాయం జరిగేలాగా చూస్తామని హామీ ఇచ్చారు .బీజేఎంఎస్ జిల్లా ప్రెసిడెంట్ మాట్లాడుతూ నాలి మధుసూదన్ రావు ఎన్సిపి స్టేట్ ప్రెసిడెంట్‌ఆదేశాల మేరకు ఇక్కడికి వచ్చి వీరి సమస్యలను పట్ల అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కార మార్గముగా పని జరగటం చాలా ఆనందంగా ఉందని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# పొదిలిలో ప్రారంభమైన కూచిపూడి శిక్షణ తరగతులు



ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి ,ప్రకాశం జిల్లా పొదిలిలో కూచిపూడి శిక్షణ తరగతులు ప్రారంభించారు శ్రీ నటరాజ కూచిపూడి కళాక్షేత్రం ఆధ్వర్యంలో నాట్య గురువు కే లక్ష్మి సారేద్యంలో కూచిపూడి శిక్షణ తరగతులు ప్రారంభించడం జరిగింది . కూచిపూడి నేర్చుకోవాలని ఆసక్తి కలిగిన చిన్నారులు 7780698718 నెంబర్ను సంప్రదించాలని నాట్య గురువుకే లక్ష్మి తెలిపారు.. పొదిలి చినబస్టాండ్ శివాలయం ప్రాంగణంలో కూచిపూడి శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో చిన్నారులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.. కూచిపూడి అనేది ఒక కళ అని సంస్కారం విలువలు కూచిపూడి నేర్చుకోవడం ద్వారా బాల్యం నుండే చిన్నారులకు అభ్యసిస్తాయని నాట్య గురువు కే లక్ష్మి అన్నారు.. ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహించాలని కోరారు.

# ఏపీటీఎఫ్ డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ



పామూరు, డిసెంబర్ 30, క్రైం కౌంటర్ ఏపిటిఎఫ్ పామూరు మండల శాఖ ఆధ్వర్యంలోమంగళవారం ఏపిటిఎఫ్ డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం పామూరు మండల విద్యాశాఖ అధికారి పి కోటిరెడ్డి చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలోఏపిటిఎఫ్ అధ్యక్షుడు మేకల శ్రీనివాసులు,ప్రధాన కార్యదర్శి షేక్ ఖాజా మస్తాన్,జిల్లా కౌన్సిలర్ మచ్చ ప్రసాద్,మరియు మండల నాయకులుముప్పూరి మాల్యాద్రి, ఓంకారం, సత్యనారాయణ, ఖాదరవలి, కాజా మొహిద్దీన్, ప్రభాకర్, ఇజ్రాయిల్ ఇర్మియా, వినోద్, గణేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.






# తరుణ్ సినిమాలు మానేయడానికి కారణం అదే.

తెలుగు సినిమా పరిశ్రమలో తనదైన ముద్ర వేసిన హీరో తరుణ్. ఎన్నో ప్రేమకథ చిత్రాలతో హిట్స్ అందుకున్నాడు. దాదాపు పదేళ్లపాటు బ్యాక్ టూ బ్యాక్ విజయాలను ఖాతాలో వేసుకుని.. అప్పట్లో యూత్ ఫేవరేట్ గా నిలిచాడు. అప్పట్లో లవ్ స్టోరీ సినిమాలతో ట్రెండ్ సెట్ చేసిన తరుణ్.. ఇప్పుడు మాత్రం సినిమాలకు దూరంగా ఉంటున్నాడు. ఈ క్రమంలో తరుణ్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు ఆయన తల్లి రోజా రమణి. 1967లో బాలనటిగా సినీరంగ ప్రవేశం చేసి, హీరోయిన్‌గా, డబ్బింగ్ ఆర్టిస్ట్‌గా 54 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానాన్ని కొనసాగించారు. ప్రహ్లాద వంటి పాత్రలతో పేరుపొందిన ఆమె, 500 పైగా చిత్రాలకు డబ్బింగ్ చెప్పి, ఎందరో హీరోయిన్లకు ప్రాణం పోశారు.హీరోయిన్‌గా, సహాయ నటిగా పలు భాషల్లో వందలాది చిత్రాలలో నటించిన ఆమె, వివాహం తర్వాత డబ్బింగ్ కళాకారిణిగా కొనసాగారు. 500 పైగా చిత్రాలకు డబ్బింగ్ చెప్పి, దాదాపు 400 మంది హీరోయిన్లకు ఆమె గాత్రాన్ని అందించారు. ముగ్గురు మొనగాళ్ళు చిత్రంలో ముగ్గురు హీరోయిన్లకు (నగ్మా, రోజా, రమ్యకృష్ణ) వేర్వేరు వాయిస్ మోడ్యులేషన్స్‌తో డబ్బింగ్ చెప్పడం ఆమె ప్రతిభకు నిదర్శనం. నరేష్, హరీష్ వంటి నటుల లేడీ గెటప్‌లకు కూడా ఆమె డబ్బింగ్ చెప్పడం విశేషం. తెలుగు సినీ పరిశ్రమలో ఐదు దశాబ్దాలకు పైగా తనదైన ముద్ర వేసిన ఒక రోజారమణి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన కొడుకు గురించి చెప్పుకొచ్చింది.వివాహం తర్వాత, ఆమె నటనకు విరామం ఇచ్చి, డబ్బింగ్ రంగంలోకి ప్రవేశించారు. అనుకోకుండా మొదలైన ఈ ప్రయాణం 500 పైగా చిత్రాలకు గాత్రాన్ని అందించే స్థాయికి చేరింది. సుహాసిని, రమ్యకృష్ణ, మీనా, రోజా, దివ్యభారతి, శిల్పాశెట్టి, దీప్తి భట్నాగర్, మీనాక్షి శేషాద్రి, ఖుష్బూ వంటి సుమారు 400 మంది ప్రముఖ హీరోయిన్లకు ఆమె డబ్బింగ్ చెప్పారు. నటనకు విరామం ఇవ్వడం తన వ్యక్తిగత నిర్ణయమేనని, భర్త చక్రపాణి గానీ, ఇతర కుటుంబ సభ్యులు గానీ ఎప్పుడూ ఒత్తిడి చేయలేదని ఆమె స్పష్టం చేశారు. ఒకప్పుడు హీరోగా స్టార్ డమ్ సంపాదించుకున్న తన తనయుడు తరుణ్ ప్రస్తుతం సినిమాలకు దూరంగా ఉండేందుకు గల కారణాలను వెల్లడించారు. తరుణ్ ఇప్పుడు వ్యాపారరంగంలో బిజీగా ఉన్నారని.. తన దృష్టిని కేవలం బిజినెస్ పై పెట్టారని అన్నారు. అటు సినిమాలతోపాటు.. ఇటు వ్యాపారరంగంలోనూ సక్సెస్ అయ్యారంటూ చెప్పుకొచ్చారు.





# ఇది తెలిస్తే అస్సలు ముట్టుకోరు..

మూర్ఛ బ్రెయిన్‌కు సంబంధించిన ఒక వ్యాధి. మెదడు పనితీరుకు సంబంధించి ఏదైనా ఆటంకం ఏర్పడినప్పుడు ఫిట్స్ వస్తుంది. ఫిట్స్ వచ్చినప్పుడు.. అవయవాలు వణకడం, ఆకస్మికంగా పడిపోవడం, తదేకంగా చూడటం, ఆందోళన, స్పృహ కోల్పోవడం, సైకోసిస్ వంటి లక్షణాలు కనిపిస్తాయంటున్నారు వైద్యులు. ఫిట్స్ చిన్న వయసులో బాధించడానికి పలు కారణాలని అంటున్నారు. అలాగని.. పెద్దయ్యాక రాదని చెప్పలేం. ఇది జీవితంలో ఎప్పుడైనా రావొచ్చంటున్నారు నిపుణులు. ఇది వారసత్వంగా తల్లితండ్రుల నుంచి సంక్రమిస్తుందా? ఆహారం ద్వారా మెదడులోకి చేరే పురుగులు కారణమా?

తల్లిదండ్రులకు మూర్ఛ సమస్య ఉంటే అది పిల్లలకు వచ్చే ప్రమాదం ఉందనే విషయాన్ని గుర్తుంచుకోవాలంటున్నారు నిపుణులు. కొన్నిసార్లు మూర్ఛ వ్యాధిగ్రస్థులను ఆసుపత్రికి తీసుకెళ్లినా.. చికిత్స చివరి వరకు కొనసాగించకుండా మధ్యలోనే వదిలేస్తారంటున్నారు. ఈ కారణంగా వ్యాధి మరింత తీవ్రంగా మారుతుంది. అలాకాకుండా.. సమయానికి చికిత్స అందిస్తే 80 నుంచి 90 శాతం మూర్ఛ రోగులలో ఈ వ్యాధి కంట్రోల్ అవుతుందని చెబుతున్నారు. అలాగే క్యాబేజ్ ఆకులను వండకుండా పచ్చిగా తినడం వల్ల టీనియా సోలియం అనే పురుగు గుడ్లు మెదడులోకి చేరతాయని వాటి కారణంగా ఏర్పడే ఇన్ఫెక్షన్ తో మూర్ఛవ్యాధి రావచ్చని హెచ్చరించారు. న్యూరో సిస్టి సెర్‌కోసిస్ నివారించదగ్గ ఇన్‌ఫెక్షన్ అని ఢిల్లీ ఎయిమ్స్ న్యూరాలజిస్ట్ డాక్టర్ ప్రియాంక సెహ్రావత్ తెలిపారు. ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే ఈ సమాచారాన్ని మేం మీకు అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.



# మద్యం, పాలు కలిపి తాగితే ఏమవుతుంది?

మద్యం తాగడం ఆరోగ్యానికి హానికరం.. ఈ విషయం అందరికీ తెలుసు.. కానీ.. ఈ ప్రపంచంలో మద్యం తాగేవారు చాలా మంది ఉన్నారు. భారతదేశంలో కూడా లక్షలాది మంది తమ అభిరుచికి తగ్గట్టుగా మద్యం తాగుతారు. కొంతమంది వివిధ రకాల ఆల్కహాల్‌లను కలిపి తాగుతారు. మరికొందరు.. ఆల్కాహాల్ తో పాటు వాటర్, సోడా, డ్రింక్స్, జ్యూస్‌లు, కొబ్బరినీరు.. ఇంకా కొన్ని డ్రింక్స్ ను కలుపుకుని తాగుతారు.. నిజానికి, మద్యం తాగే విషయంలో ప్రజలకు అనేక ప్రాధాన్యతలు ఉంటాయి.

కానీ ఈ తరహా మద్యం తాగడం వల్ల కొన్నిసార్లు శరీరంపై చెడు ప్రభావం చూపుతుంది. అదేంటంటే.. మద్యం, పాలు తాగడం.. కొందరు పాలు తాగిన వెంటనే మద్యం తాగుతారు. మరికొందరు మద్యం తాగే ముందు పాలు తాగుతారు. ఇది శరీరాన్ని ఖచ్చితంగా ఎలా ప్రభావితం చేస్తుందో తెలుసుకుందాం..

పాలు తాగిన వెంటనే మద్యం, బీరు తాగడం వల్ల చాలా మంది శరీరాలపై ప్రభావం ఉండదు. అయితే, కొంతమందికి జీర్ణ సమస్యలు రావచ్చు. మద్యం %-% బీరు, పాలు కలిపి తాగడం వల్ల కొన్నిసార్లు ఉబ్బరం, వాంతులు వంటి సమస్యలు వస్తాయి. అందువల్ల, అలాంటి సమస్యలు వచ్చే అవకాశం ఉన్నా.. లేదా ఎప్పుడైనా బాధపడి ఉంటే.. పాలు, మద్యం కలిపి తాగకుండా ఉండండి.

పాలు తాగడం వల్ల ఆల్కహాల్ శోషణ మందగిస్తుందని కొందరు అంటున్నారు. కానీ ఇది ఆమ్లత్వం, ఉబ్బరానికి దారితీస్తుంది. కాబట్టి, సరైన జాగ్రత్తలు తీసుకోండి. ముఖ్యంగా, ఇప్పటికే ఆరోగ్య సమస్యలు ఉన్నవారు పాలు, ఆల్కహాల్ తాగడానికి ప్రయత్నించకూడదు.

పాలు తాగిన కొన్ని గంటల తర్వాత మద్యం తాగడం వల్ల శరీరంపై ఎటువంటి ప్రతికూల ప్రభావాలు ఉండే అవకాశం తక్కువ. అందువల్ల, పాలు %-% ఆల్కహాల్ మధ్య దూరం ఉంచడం మంచిది.. పాలు తాగితే, తాగేటప్పుడు తక్కువ ఆల్కహాల్ కంటెంట్ ఉన్న ఆల్కహాల్‌ను ఎంచుకోండి. సోడా లేదా కార్బోనేటేడ్ పానీయాలు తాగడం మానుకోండి. అసలు ఇలా చేయడం కూడా కరెక్ట్ కాదు..

గమనిక.. మద్యం తాగడం ఆరోగ్యానికి హానికరం. మేము మద్యం సేవించడాన్ని ప్రోత్సహించడం లేదు. ఏదైనా ప్రయోగాన్ని ప్రయత్నించే ముందు దయచేసి నిపుణుడిని సంప్రదించండి..



# ఆస్ట్రేలియా నుంచి అఫ్రిదీ అవుట్..

పాకిస్థాన్ స్టార్ పేసర్ షాహీన్ షా అఫ్రిదీకి ఆస్ట్రేలియా గడ్డపై గట్టి షాక్ తగిలింది. బిగ్ బాష్ లీగ్?లో మెరుపులు మెరిపిద్దామని వెళ్లిన ఈ స్పీడ్‌స్టర్, అనూహ్యంగా గాయం బారిన పడి టోర్నీ నుంచి అర్ధాంతరంగా వైదొలిగాడు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఆదేశాల మేరకు అతను ఆస్ట్రేలియాను వీడి స్వదేశానికి బయలుదేరాడు. ఫిబ్రవరి-మార్చి నెలల్లో భారత్, శ్రీలంక వేదికలుగా జరగనున్న టీ20 వరల్డ్ కప్ దృష్ట్యా రిస్క్ తీసుకోవడం ఇష్టం లేక పీసీబీ ఈ నిర్ణయం తీసుకుంది.

బ్రిస్బేన్ హీట్ జట్టు తరపున ఆడుతున్న షాహీన్ అఫ్రిదీకి, డిసెంబర్ 27న అడిలైడ్ స్ట్రైకర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గాయమైంది. బౌలింగ్ చేస్తున్న సమయంలో 14వ ఓవర్లో అతని కుడి మోకాలికి తీవ్రమైన నొప్పి రావడంతో, అతను మైదానంలోనే కుంటుతూ కనిపించాడు. కనీసం తన ఓవర్‌ను కూడా పూర్తి చేయలేక మధ్యలోనే డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్లిపోయాడు. మోకాలి గాయం తీవ్రతను గమనించిన పీసీబీ, అతనికి సరైన చికిత్స అందించేందుకు వెంటనే పాకిస్థాన్‌కు తిరిగి రావాలని కోరింది. తన నిష్క్రమణపై షాహీన్ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. "బ్రిస్బేన్ హీట్ టీమ్, ఫ్యాన్స్ చూపించిన ప్రేమకు నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను. ఊహించని గాయం వల్ల బోర్డు నన్ను వెనక్కి పిలిచింది. త్వరలోనే మళ్ళీ మైదానంలోకి వస్తానని ఆశిస్తున్నాను. అప్పటి వరకు నా టీమ్‌కు బయట నుంచే మద్దతు ఇస్తాను" అని పేర్కొన్నాడు. ఫిబ్రవరిలో జరగబోయే వరల్డ్ కప్ నాటికి షాహీన్ ఫిట్‌నెస్ పాక్ జట్టుకు చాలా కీలకం. అందుకే పీసీబీ మెడికల్ టీమ్ పర్యవేక్షణలో అతనికి చికిత్స అందించనున్నారునిజానికి ఈసారి బిగ్ బాష్ లీగ్ షాహీన్ అఫ్రిదీకి అస్సలు కలిసిరాలేదు. ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో అతను కేవలం రెండు వికెట్లు మాత్రమే తీయగలిగాడు. పైగా అతని ఎకానమీ రేటు 11.19గా ఉంది, అంటే బ్యాటర్లు అతడిని చితక్కొట్టారు. డెబ్యూ మ్యాచ్‌లోనే వరుసగా రెండు బీమర్లు (హై ఫుల్ టాస్) వేసినందుకు అంపైర్లు అతడిని బౌలింగ్ నుంచి తొలగించారు. ఆరంభంలోనే అపశ్రుతి ఎదురైన షాహీన్, ఇప్పుడు గాయంతో సీజన్ మొత్తానికి దూరం కావడం అతని ఫ్యాన్స్‌ను నిరాశకు గురిచేస్తోంది.



# ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో షెఫాలీ వర్మ జోరు: టాప్-10లో ముగ్గురు భారత స్టార్ ప్లేయర్లు!

ఐసీసీ (%×జజ%) విడుదల చేసిన తాజా మహిళా టీ20 ర్యాంకింగ్స్‌లో భారత యువ ఓపెనర్ షెఫాలీ వర్మ అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. ఇటీవల శ్రీలంకతో జరిగిన టీ20 సిరీస్‌లో నిలకడగా రాణించడమే కాకుండా, తనదైన శైలిలో మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడి జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించారు. ఈ ఫామ్ ప్రభావంతో ఆమె తన కెరీర్ ర్యాంకింగ్‌ను మెరుగుపరుచుకుంటూ అంతర్జాతీయ స్థాయిలో తన ప్రాధాన్యతను మరోసారి చాటిచెప్పారు.

తాజా ర్యాంకింగ్స్ గణాంకాలను పరిశీలిస్తే, షెఫాలీ వర్మ ఏకంగా నాలుగు స్థానాలు ఎగబాకి 736 పాయింట్లతో 6వ ర్యాంక్‌ను కైవసం చేసుకున్నారు. శ్రీలంక బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ పరుగుల వర్షం కురిపించడంతో ఆమె ఖాతాలో భారీగా రేటింగ్ పాయింట్లు వచ్చి చేరాయి. మైదానంలో ఆమె చూపిస్తున్న దూకుడు మరియు ఆత్మవిశ్వాసం టీమ్ ఇండియాకు రాబోయే మెగా టోర్నీల్లో పెద్ద ప్లస్ పాయింట్ కానుంది.

షెఫాలీ వర్మతో పాటు టీమ్ ఇండియాకు చెందిన మరో ఇద్దరు స్టార్ ప్లేయర్లు టాప్-10లో చోటు దక్కించుకోవడం విశేషం. భారత వెటరన్ బ్యాటర్ స్మృతి మంధాన 767 పాయింట్లతో రెండో స్థానాన్ని పదిలం చేసుకోగా, మరో మిడిలార్డర్ బ్యాటర్ జెమీమా రోడ్రిగ్స్ 643 పాయింట్లతో పదో స్థానంలో నిలిచారు. ఒకేసారి ముగ్గురు భారత క్రీడాకారిణులు ప్రపంచ అత్యుత్తమ 10 మంది బ్యాటర్ల జాబితాలో ఉండటం భారత మహిళా క్రికెట్ ఎదుగుదలకు నిదర్శనం.

మొత్తంగా ఈ ర్యాంకింగ్స్ జాబితాను చూస్తే, ఆస్ట్రేలియాకు చెందిన స్టార్ ప్లేయర్ బెత్ మూనీ 794 పాయింట్లతో అగ్రస్థానాన్ని సుస్థిరం చేసుకున్నారు. ఆమె తర్వాతి స్థానాల్లో భారత్, ఇంగ్లాండ్ మరియు న్యూజిలాండ్ క్రీడాకారిణులు గట్టి పోటీని ఇస్తున్నారు. రాబోయే సిరీస్‌లలో మన భారత క్రీడాకారిణులు ఇదే జోరును కొనసాగిస్తే, అగ్రస్థానానికి చేరుకోవడం పెద్ద కష్టమేమీ కాదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H.No. 1-94, Nekunampuram, Pokur, Prakasam, Andhra Pradesh - 523113. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com